# 'పేట'కు మహర్దశ

- వరాల జల్లు కురిపించిన మంత్రి కేటీఆర్
- హ్యాట్రిక్ ప్రభుత్వంలో అమలు

అశ్వారావుపేట, నవంబర్ 20: గిరిజన నియోజకవర్గమైన అశ్వారావుపేటపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వరాల జల్లు ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ హామీల అమలుతో అశ్వారావుపేటకు మహర్దశ పట్టనుంది.



అశ్వారావుపేట రోడ్ షోలో వరాలు ప్రకటిస్తున్న మంత్రి కేటీఆర్



అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామం

## రెండు కొత్త మండలాలు

నియోజకవర్గంలో ప్రస్తుతం ఐదు మండలాలు ఉన్నాయి. వీటిలో చంద్రుగొండ పాత మండలం నుంచి కొత్త మండలంగా అన్నపురెడ్డిపల్లి ఏర్పాటైంది. పరిపాలనా సౌలభ్యం, మౌలిక సదుపాయాల కోసం అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం, దమ్మపేట మండలం పట్వారీగూడెం కేంద్రాలుగా రెండు కొత్త మండలాలు ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. వీటిని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం జరిగిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ.. అతి త్వరలో రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ రెండు కొత్త మండలాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.



దమ్మపేట మండలం పట్వారీగూడెం గ్రామం

## నర్సరీలకు ఉచిత విద్యుత్




రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌ను వ్యవసాయ అనుబంధంగా ఉన్నఉద్యాన నర్సరీలకు కూడా వర్తింపజేస్తామని మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇది ఉద్యాన నర్సరీలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. నర్సరీ యజమానులకు ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది.



## పామాయిల్ రైతులకు శుభవార్త

పామాయిల్ రైతులకు మంత్రి కేటీఆర్ శుభవార్త అందించారు. కనీస మద్దతు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. నూనె దిగుబడి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయడంతో ఆయిల్‌పాం గెలల ధర పతనమవుతున్నది. దీంతో ఆయిల్‌పాం రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీస మద్దతు ధరతో రైతులను ఆదుకుంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

## అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు



నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న అసైన్డ్ భూములకు కూడా పూర్తి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించారు. దీని ద్వారా భూముల అమ్మకాలు, కొనుగోళ్లకు వీలవుతుంది. రుణాల కోసం బ్యాంకుల్లో తనఖా పెట్టొచ్చు. వారసులకు తక్షణమే బదిలీ చేయొచ్చు.

## 'పేట'కు మున్సిపల్ హోదా



గిరిజన నియోజకర్గ కేంద్రమైన అశ్వారావుపేట మేజర్ పంచాయతీకి వచ్చే మున్సిపల్ హోదా కల్పిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. 'పేట'ను మున్సిపాలిటీగా చేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాదిలో జరిగే మున్సిపల్ ఎన్నికల నాటికి అశ్వారావుపేట మున్సిపాలిటీ అవుతుందని చెప్పారు.

## దమ్మపేటకు జూనియర్ కళాశాల

నియోజకవర్గంలో అతి పెద్ద రెండో మండలమైన దమ్మపేటకు ప్రభుత్వం జూనియర్ కళాశాలను మంజూరు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. డిసెంబర్ 3 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కళాశాల మంజూరవుతుందని చెప్పారు. దీనివల్ల స్థానిక విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నతి విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు.



## దమ్మపేటకు 30 పడకల ఆసుపత్రి



దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ కేంద్రం ప్రస్తుతం పది పడకల ఆసుపత్రిగా ఉంది. ఇది అప్‌గ్రేడ్ అయితే రోగులకు మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.

## ప్రజాభివృద్ధికే ప్రాధాన్యం



ప్రజాభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నాను. సీఎం కేసీఆర్ సహకారంతో అశ్వారావుపేటకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాను. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం నుంచి అత్యధికంగా నిధులు తీసుకొచ్చాను. మరింత అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్‌ను మరోసారి ప్రజలు గెలిపించాలని కోరుతున్నాను. **– మెచ్చా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే**

## కచ్చితంగా అమలు చేస్తాం



బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుంది. ఎమ్మెల్యే మెచ్చా ద్వారా స్థానిక అవసరాలను సేకరించిన మంత్రి కేటీఆర్.. రోడ్ షోల్లో స్పష్టమైన హామీ ఇచ్చారు. డిసెంబర్ 3 తర్వాత హ్యాట్రిక్ విజయంతో ఏర్పాటయ్యే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ హామీలన్నీ సంపూర్ణంగా అమలవుతాయి.

**– ఉప్పల వెంకటరమణ, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్**

# 'కారు'.. జోరు

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 20: ఎన్నికల ప్రచారంలో 'కారు' శరవేగంతో దూసుకెళ్తున్నది. మెచ్చా నాగేశ్వరరావును గెలిపించాలంటూ బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. పట్టణంలోని నందమూరి నగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఇంటింటి ప్రచారంలో పార్టీ ప్రజాప్రతినిధులు–నాయకులు జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బానోత్ పద్మావతి, యూఎస్ ప్రకాష్, తాడేపల్లి రవికుమార్, సంకా ప్రసాద్, వగ్గెల పూజిత, లింగిశెట్టి వెంకటేశ్వరావు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 20: మండలంలోని పాపిడిగూడెం, ఉట్లపల్లి, గుమ్మడవల్లి, కోయరంగాపురం, ఖమ్మంపాడు, మేకలబండ, గుంటిమడుగు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆళ్ల రాంబాబు, కోడూరి నాగేశ్వరావు, కరుటూరి వెంకటేశ్వరావు, కొవ్వాసి రాంబాబు, పుట్టా సత్యం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ములకలపల్లి, మార్చి 20: మండలంలోని విజయపురి కాలనీలో నాయకులు ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శెనగపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, పాలకుర్తి ప్రసాద్, బండి కొమరయ్య, కొండవీటి రాజారావు, పు ష్పాల సాయి, బిక్కుమళ్ల సుధాకర్, బీబినేని హరీష్, పుష్పాల హ నుమంతరావు, బాబూరావు, నల్లబెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

దమ్మపేట, నవంబర్ 20: మండలంలోని పార్కలగండి, నాచారం గ్రామాలకు చెందిన 20 కుటుంబాల వారు సోమవారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు పైడి వెంకటేశ్వరావు, సోయం వీరభద్రం, చీకటి రామారావు, మడుసు శ్రీను, బేతిని నాగేశ్వరరావు, మోరంపూడి రత్నాజీ పాల్గొన్నారు.

### నేడు, రేపు మెచ్చా పర్యటన

దమ్మపేట, నవంబర్ 20: మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం మండలంలో పర్యటిస్తారని నాయకులు రాజేశ్వరరావు, రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మొండివెర్ర, మొండివర్రె కాలనీ, శ్రీరాంపురం, సరోజినీపురం, నల్లివారిగూడెం, నాగుపల్లి, నాచారం, సీతారాంపురం, అసన్నగూ డెం, మర్రిగూడెం, రాళ్ల బంజర, గణేస్‌పాడు, గున్నేపల్లి, గట్టుగూడెం, ముష్టిబండ, వడ్లగూడెం, అల్లిపల్లి, రంగువారిగూడెం, మారప్పగూ డెం, కొత్తూరు కాలనీ, అచ్యుతాపురం కాలనీల్లో పర్యటిస్తారని వివరించారు.

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 20: మండలంలో బుధవారం మెచ్చా నాగేశ్వరరావు పర్యటనను విజయవంతం చేయాలంటూ నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి, బానోత్ పద్మావతి సోమవారం అనంతారంలో సమావేశం నిర్వహించారు.



దమ్మపేట: గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మెచ్చా



అశ్వారావుపేట టౌన్: ప్రచారం చేస్తున్న నాయకులు



అశ్వారావుపేట టౌన్: నందమూరి నగర్‌లో ప్రచారం



అశ్వారావుపేట రూరల్: పాపిడిగూడెంలో ప్రచారం



అశ్వారావుపేట రూరల్: ఉట్లపల్లిలో ప్రచారం



ములకలపల్లి: ఇంటింటి ప్రచారంలో నాయకులు